



## యాదాద్రి- ఏసి -లాడ్జ్ ప్రారంభించి న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

సాయి సూర్య
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 8 ఏప్రిల్ 2025 | పేజీలు : 4

# విద్యార్థుల భద్రతకు కరాటే శిక్షణ అద్భుతం





- విద్యార్థుల భద్రతకు కరాటే శిక్షణ అద్భుతం
- బాలికల్లో ఆత్మస్థైర్యం పెంచేందుకు సర్కారు పాఠశాలల్లో కరాటే శిక్షణ.
- నాగన్ పల్లి జెడ్పిహెచ్ఎస్ హెచ్ఎం పి.నందిత

ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 7 ఇబ్రహీంపట్నం నాగన్ పల్లి గ్రామంలో రామోజీ ఫౌండేషన్ సంస్థ తన సొంత నిధులతో నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు ఆత్మస్థైర్యం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కరాటే శిక్షణ నిర్వహిస్తున్నారు. కరాటే శిక్షణ పూర్తయిన సందర్భంగా విద్యార్థులకు ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాలికలకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అదేవిధంగా కరాటే గ్రాండ్ మాస్టర్ మంకాల అశోక్ కుమార్ ను ఉపాధ్యాయులు శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.నందిత మాట్లాడుతూ అమ్మాయిలపై దాడులు, అత్యాచారాలు ఎదుర్కొనేందుకు బాలికల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం చేపట్టింది. జిల్లాలో ఎంపిక చేసిన ప్రభుత్వ పాఠశాలల బాలికలకు సెల్ఫ్ డిఫెన్స్ కోసం పాఠశాల స్థాయి నుంచే ఉచితంగా కరాటేలో శిక్షణ ఇస్తున్నారని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో...

జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, మోడ ల్ స్కూల్స్, కస్తూర్బా పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలను ఈపథకం కిందట ఎంపిక చేశారు. జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేయబడిన

- మిగతా 3లో పేజిలో

# మహమ్మద్ జాంగీర్ కుటుంబాన్ని ఆదుకోవాలి

-ఒక్కరికి ఉద్యోగం ఇవ్వాలి
-5 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్
-పెండ్యాల బ్రహ్మయ్య



యాచారం సూర్య న్యూస్ (ఏప్రిల్ 07):. యాచారం మండల పరిధిలో గునుగల్ సమీపంలో క్రీడ వ్యవసాయ శాఖ పరిశోధన కేంద్రంలో కొంతకాలంగా పనిచేస్తున్న గును గల్ గ్రామానికి చెందిన మహమ్మద్ జహంగీర్ కార్మికుడు వీధి నిర్వహణలో క్రింద పడి పడిపోగా. క్రీడల్లో ప్లాంట్ టెక్నికల్ అధికారి శ్రీకాంత్ క్రీడ వాహనంలో యాచారం ప్రభుత్వ ఆసుపత్రికి వెంటనే తరలించారు. వారి పరిస్థితి విషమించడంతో వెంటనే ఇబ్రహీంపట్నం ఆసుపత్రికి తీసుకపోవాలని వైద్యులు సూచించారు. మార్గమధ్యంలో వ్యక్తి చనిపోయాడు. సోమవారం వెంటనే విషయం తెలుసుకున్న సిఐటియు జిల్లా నాయకులు పెండ్యాల బ్రహ్మయ్య, మహమ్మద్ జాంగిర్ ను పరామర్శించారు. మహమ్మద్ జాంగిర్ కుటుంబాన్ని వెంటనే ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కుటుంబానికి ఉద్యోగం ఇవ్వాలని అన్నారు. ఐదు లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్రీడాముందు ప్లాకార్డ్ తో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్మికులందరికీ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, పిఎఫ్ ఈఎస్ ఐ సౌకర్యం కల్పించాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పించాలని అని డిమాండ్లతో క్రీడా అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కీసరి నర్సిరెడ్డి, చందు నాయక్, ఎల్లయ్య, క్రీడా యూనియన్ ఉపాధ్యక్షులురాములు , బాలకృష్ణ, సత్యనారాయణ, యాదయ్య, శివకుమార్, సురేష్, నరసింహ, యాదయ్య, శోభ, అలివేలు, కృష్ణ, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు వంట సామాగ్రి పంపిణీ

దాత నక్క శ్రీనివాస్ యాదవ్

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యా బోధన

ఎంఈఓ పాండురంగారెడ్డి



యాచారం సూర్య న్యూస్ (ఏప్రిల్ 07):. మండల పరిధిలో మొండి గౌరెల్లి ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి వంట సామాగ్రి, ఆట వస్తువులు ఫ్యాన్లు, ట్యూబ్ లైట్స్, చైర్స్ హయత్ నగర్ వాస్తవ్యులు దాత నక్క శ్రీనివాస్ యాదవ్ పంపిణీ చేశారు. సోమవారం ఈ కార్యక్రమంలో భాగంగా.. ఉపాధ్యాయురాలు చాంద్ సుల్తానా ఆలోచన మేరకు ఈ పాఠశాలకు ఎంతగానో అభివృద్ధి చేయడంలో మండల విద్యాధికారి పాండురంగారెడ్డి, ఆ గ్రామస్తులు ఆమెను అభినందించారు. ప్రవేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థులకు విద్యాబోధన తో పోటీపడేటట్లు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్, బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్, సెక్రటరీ సత్యనారాయణ, మేకల యాదగిరి రెడ్డి, కుంచారపు సందీప్ రెడ్డి, స్కూల్ చైర్మన్ గుర్రం అమృతమ్మ, ఉపాధ్యాయులు శ్రీలత, కళమ్మ, మంజుల లలిత, గోల్కొండ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత్ కుమార్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు



యాచారం సూర్య న్యూస్ ( ఏప్రిల్ 07):. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇన్చార్జి మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డికి యాచారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొండపురం శ్రీశైలం, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షులు ఆడాల గణేష్ మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛంతో, శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఆయన జన్మదిన వేడుకల సందర్భంగా వారు మాట్లాడుతూ... సుమారు 16 సంవత్సరాలుగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు నాయకులకు చేదోడు వాదోడుగా ఉంటూ, ఏ ఆపద వచ్చిన అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పైన దృష్టి సారించి, అటువంటి నాయకుడు ఉండడం ప్రజల అదృష్టమని
వారు భావించారు. భవిష్యత్తులో ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి ఎమ్మెల్యే గా గెలుపొందాలని ఆశీర్వదించారు.

# పాఠశాల అభివృద్ధికి ఎల్లవేళలా ముందుంటా

## బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ
## కొడిచెర్ల ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడి విద్యార్థులకు ఫర్నిచర్ అందజేత.





కొత్తూరు, సూర్య టుడే (ఏప్రిల్ 7)
ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఎల్లవేళల ముందుఉంటా బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ అన్నారు. మండలంలోని కొడి చర్ల గ్రామం లో గల ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడి విద్యార్థులకు సోమవారం ఆయన ఫర్నిచర్ అందజేశారు. పాఠశాల, అంగన్వాడీలో పర్నిచర్ కొరత ఉందన్న విషయం స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అందుకు వెంటనే ఆయన ఫర్నిచర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు పాఠశాల స్థాయిలోనే పడతాయని అన్నారు. పాఠశాల అభివృద్ధికి తన సహకారం ఎప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. ఫర్నిచర్ అందజేసిన ఆయనను గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళ్లెం నరసింహారెడ్డి, జంగయ్య యాదవ్, మాణిక్ రెడ్డి, మల్లేష్ యాదవ్, జంగయ్య, శేఖర్, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.

# కేతకీ సంగమేశ్వర దేవస్థానం నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా నూతన చైర్మన్ పాలక మండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి



తేదీ 07/04/2025 న,
జహీరాబాద్ సూర్య న్యూస్ ఝరాసంఘం గ్రా?? %డ% మం?? శ్రీ కేతకీ సంగమేశ్వర దేవస్థానం ఆలయంలో సోమవారం రోజున శ్రీసంగమేశ్వర స్వామి వారికి తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికీ పాలభి శేకం నిర్వహించారు.ముందుగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు.అనంతరం శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి దేవస్థానం నూతన పాలక మండలి చైర్మన్ శ్రీ.అప్పగారి.శేఖర్ పాటిల్ , కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా చైర్మన్ , కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి ఈకార్యక్రమంలో ఝరాసంఘం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హన్మంత్ రావు పాటిల్,జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.నర్సింహారెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్ ,సత్వార్ సోసైటి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి,అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పి.నాగిరెడ్డి,జిల్లా యూత్ మాజీ అధ్యక్షుడు ఉదయ్ శంకర్ పాటిల్,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి,బి.మల్లికార్జున్ ఝరాసంఘం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఆలయం అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆచూకీ తెలిస్తే వివరాలు తెలపండి



షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 7):
షాద్ నగర్ మున్సిపల్ పరిధిలో బుచ్చి గూడ అండర్ పాస్ దగ్గర గుర్తు తెలియని మగ వ్యక్తి వయస్సు అందాజ 35-40 సంవత్సరాలు ఉండి బ్రిడ్జి సమీపంలో , %చీఎ%-44 బై పాస్ రోడ్డు ప్రక్కన సర్వీస్ రోడ్డు పక్కన గల ఒక కానుగ చెట్టుకి ఊరి వేసుకొని చనిపోవడం జరిగినది. కావున ఇట్టి వ్యక్తిని ఎవరైనా గుర్తుపట్టినచో షాద్ నగర్ పోలీస్ స్టేషన్ కి వచ్చి తెలపగలరు.
లేదా ఈ క్రింది నెంబర్లకు తెలుపగలరు
%ళ్ఫ్ర.చీశీ%:9666712683- శ్రీ రాములు, అసిస్టెంట్- సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, షాద్ నగర్ పోలీస్ స్టేషన్
%ళ్ఫ్ర.చీశీ%:8712568380- సుశీల, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, షాద్ నగర్ పోలీస్ స్టేషన్%ళ్ఫ్ర.చీశీ%: 8712663329 - షాద్ నగర్ పోలీస్ స్టేషన్ వివరాలు తెలుపగలరని షాద్నగర్ పోలీస్ సిఐ విజయ్ కుమార్ ఒక పట్టణంలో తెలిపారు.

# చదువులో ఆణిముత్యం

## ప్రభుత్వ ఉద్యోగం సాధించాడు

షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 7): షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం పరిధిలోని భీమారం గ్రామం శివారులో ని మెల్లోని గడ్డ తండా కు చెందిన పాత్లవత్ రాజేష్ ,రైతు కుటుంబంలో జన్మించి పట్టుదలతో చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించిన రాజేష్ , చదువులో ఆణిముత్యం అంటారు.

%గ్లానూ% ఉడిత్యల్ ప్రభుత్వ పాఠశాలలో చదివి ఇంటర్మీడియట్, విజేత జూనియర్ కళాశాల, షాద్ నగర్ లో విద్యా అభ్యసించి గ్రాడ్యుయేషన్ జె బి ఐ టి కళాశాలలో బిటెక్ ఈ సి ఈ మొయినాబాద్, లో కష్టపడి చదువుతూన్న పాత్లవత్ రాజేష్తండ్రి పి.బలరామ్ తల్లి పి. చిన్నమ్మ వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తూ కొడుకును ఉన్నత స్థాయిలో ఉండాలని ఉద్దేశంతో కష్టపడి చదివించారు. వారి కష్టం ఫలితమే నేడు ప్రభుత్వ ఉద్యోగం వచ్చిందని రాజేష్ అంటున్నాడు.తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్ 1-240 (సేవ ఆశించబడింది)ర్యాంకు -డి.ఎస్.పి గ్రూప్ 2-185(%ూ శ్రీశీ% 3వ)గ్రూప్ 3-314గ్రూప్ 4- రాజేంద్రనగర్ డివిజన్లోని ఆర్డీఓ కార్యాలయంలో రెవెన్యూ విభాగంలో జూనియర్ అసిస్టెంట్, ఉద్యోగంలో బాధ్యతలు చేపట్టారు. పేదరికంతో ఉండి కష్టపడి ప్రభుత్వ ఉద్యోగం సాధించినందుకు కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు స్నేహితులు అభినందిస్తున్నారు.



## నూతన శాసన మండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బాలు నాయక్

చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 7

తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యులుగా సోమవారం ప్రమాణ స్వీకారం చేసిన అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, ప్రముఖ సినీనటి,రాజకీయ నాయకురాలు విజయశాంతి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డితో కలిసి దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ప్రమాణ స్వీకారమైన సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాష్ట్రాభివృద్ధి, ప్రజాసేవ, ప్రజల సంక్షేమం కోసం నూతన సభ్యులు కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. శాసన మండలిలో వారి అనుభవం, నాయకత్వం రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతుందని బాలు నాయక్ గారు పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, పటేల్ మహేందర్ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సేన ఆధ్వర్యంలో పలువురికి పదవులు



జిల్లా ప్రధాన కార్యదర్శి గా జివ్వ సుధాకర్,ఏకగ్రీవంగా ఎన్నికషాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 7):జాతీయ బీసీ సేన షాద్ నగర్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి మరియు నియోజక వర్గ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ గార్ల ఆధ్వర్యంలో సోమవారం బాస వరలక్ష్మీ నివాసంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణయ్య హాజరై పలువురికి పదవులను ఇవ్వడం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి గా జివ్వ సుధాకర్, ఫరూక్ నగర్ మండల మహిళా అధ్యక్షురాలిగా జక్కుల జలజ ముదిరాజు, షాద్ నగర్ పట్టణ మహిళా అధ్యక్షురాలిగా కాటం భాగ్యలక్ష్మి గౌడ్, 4వ వార్డు యువజన అధ్యక్షులుగా కవిదీదేవి రాహుల్, కు నియామక పత్రాలు అందించి వారికి శాలువాలతో సత్కరించారు.

# విద్యార్థుల భద్రతకు కరాటే శిక్షణ అద్భుతం



పాఠశాలల్లో బాలికలకు శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించారు. దాదాపు 9,500 మంది బాలికలకు మూడు నె లల పాటు ఉచితంగా కరాటే శిక్షణ ఇచ్చేందకు ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ శిక్షణ ద్వారా శారీరక దృఢత్వంతో పాటు ఏకాగ్రత అలవడనుంది.ఆడబిడ్డల రక్షణకు కరాటే రక్షణ కవచంగా నిలుస్తుందన్నారు. ఆడబిడ్డల రక్షణ కోసం, ఆరోగ్యవంతమైన సమాజం కోసం కరాటే ఎంతగానో తోడ్పాటును అందజేస్తుంది. కరాటేలో కటాస్, స్పారింగ్ అనే రెండు భాగాలు, ఇందులో పూర్తిగా పంచ్లు, కిక్స్, బ్లాకింగ్స్, త్రోస్, లాక్స్, మూవింగ్ జంప్స్, బ్రేకింగ్స్, కర్ర స్టంట్స్ వంటి మూమెంట్స్ శిక్షణను కరాటే గ్రాండ్ మాస్టర్లు ఇస్తున్నారని తెలిపారు.

లిప్రతిరోజు 45 నిమిషాల పాటు...

బాలికలకు కరాటే నేర్పేందుకు శిక్షకులైన కరాటే మాస్టర్లను విద్యాశాఖ అధికారులు ఎంపిక చేశారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 30 మంది కరాటే మాస్టర్లను నియమించారన్నారు. ప్రతీ మాస్టర్కు ప్రతీ నెల రూ. 5 వేల గౌ రవ వేతనం ప్రభుత్వం ఇస్తుంది. పాఠశాలలో వారానికి మూడు రోజుల పాటు కరాటే క్లాస్లు నిర్వహిస్తున్నారు. ప్రతి రోజూ 45 నిమిషాల పాటు కరాటే శిక్షణ ఇస్తున్నారు.

**కరాటేను కోర్సుగా ప్రవేశపెట్టాలి.**

కరాటే మాస్టర్, మంకాల అశోక్ ఇబ్రహీంపట్నం

ససమాజంలో అమ్మాయిలపై జరిగే అఘాత్యాలను రూపు మాపేందుకు కరాటే ఉపయోగపడుతోంది. స్కూల్ స్థాయి నుంచే అ మ్మాయిలకు మార్షల్ ఆర్ట్స్ అందించడం ద్వారా వారికి రక్షణ కవచంగా నిలుస్తోంది. ఎదుటి వారిని నిర్భయంగా ఎదుర్కోవచ్చు.

ప్రభుత్వ పాఠశాలల్లో మూడు నెలలే కాకుండా సంవత్సరం మొత్తం కరాటే కోర్సును ప్రవేశపెడితే అమ్మాయిలకు పూర్తి స్థాయిలో న్యాయం చేసినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాగన్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాల ఇంచార్జ్ కె. రవీందర్ ఉపాధ్యాయులు జ్యోతి, సురేఖ, సరిత,నరేందర్. విద్యార్థులు మాధురి, ప్రణీత,లక్ష్మి,హారిక, సౌమ్య ,విద్యశ్రీ, కావ్య తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి- ఏసి - లాడ్జ్ ప్రారంభించి న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్







షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 7):
షాద్ నగర్ బైపాస్ లో యాదాద్రి గ్రాండ్ హెూటల్ పైన యాదాద్రి ఏసి లాడ్జ్,హెూటల్ ను సోమవారం ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ యజమాని నడికుడ ఆంజనేయులు యాదవ్ నడికుడ రఘునాథ్ యాదవ్ కుటుంబ సభ్యులు ,ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా పూజా కార్యక్రమం నిర్వహించి లాడ్జ ప్రారంభోత్సవం.. రిబ్బన్ కట్ చేసి యజమానులతో కాసేపు మాట్లాతూ.. యువకులు వ్యాపార రంగంలో రాణించాలని హెూటల్, వసతి గృహము గదులు చక్కగా నిర్మించారు అని అన్నారు. హెూటల్ వసతి గృహాలు చక్కగా నడిపించలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మార్కెట్ కమిటి వై ఎస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, నాయకులు అగ్గనూర్ బస్వంఅప్ప, ఏసీ లాడ్జ్ రూములను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నడికూడ రఘునాథ్ యాదవ్ ఆంజనేయులు యాదవ్, గడ్డం శ్రీనివాస్ యాదవ్, లింగం యాదవ్, శ్రీకాంత్ రెడ్డి సురేష్ రెడ్డి, గుండ్రాతి బాలరాజు గౌడ్ , ముబారక్,యన్. బాబు యాదవ్, కమ్మదనం నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# పెదోళ్ల ఇంట "సన్నబియ్యం బువ్వ" అదిరింది..!

- అప్పారెడ్డి గూడ గ్రామంలో పేదల ఇంట భోజనం చేసిన ఎమ్మెల్యే తదితర మండల అధికారులు.
- లబ్ధిదారులు కిందిభావి యాదయ్య, అరుణమ్మ ఇంట ప్రముఖుల భోజనం.
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



నందిగామ సూర్య టుడే ఏప్రిల్ 7
రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రేషన్‌పై సన్న బియ్యం పంపిణీ పథకం సూపర్ రెస్పాన్స్‌ను సొంతం చేసుకుంది. ఈ పరిణామంతో లబ్ధిదారులు సన్న బియ్యం కోసం రేషన్ షాపుల ఎదుట క్యూ కడుతున్నారు. ఉగాది పర్వదినాన రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టిన విషయం విధితమే. అయితే, ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యంపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించేందుకు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ఏదో ఒకరోజు లబ్ధిదారుల ఇళ్లలో భోజనం చేయాలని ప్రభుత్వం పిలుపునిచ్చింది. ఈ క్రమంలోనే
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలం అప్పారెడ్డి గూడ గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారులు కింది బావి యాదయ్య, అరుణ అనే పేదల ఇంట ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎంపీడీవో సుమతి, ఎస్సై గోపాలకృష్ణ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జంగా నరసింహులు, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ తదితరులు హాజరై లబ్ధిదారుల ఇంట్లో సన్న బియ్యం భోజనం చేశారు. లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులతో కలసి సహపంక్తి భోజనం చేశారు.

**బియ్యం దొడ్డువా.. సన్నవా..?**

నందిగామ మండలం అప్పారెడ్డి గూడ గ్రామంలో లబ్ధిదారుల ఇంట భోజనం చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పలువురు సన్నబియ్యం లబ్ధిదారులతో స్వయంగా మాట్లాడారు. రేషన్ షాపులో తెచ్చుకున్న సన్న బియ్యం బాగున్నాయా అని ప్రశ్నించారు. అందరూ ఈ బియ్యం దొడ్డుగా ఉన్నాయి అంటున్నారు మీరు ఏమనుకుంటున్నారు మీకు బియ్యం ఎలా వచ్చాయి అని ఎమ్మెల్యే శంకర్ లబ్ధిదారులను ప్రశ్నించారు. దీంతో లబ్ధిదారులు మాట్లాడుతూ సన్న బియ్యం తెచ్చుకున్నామని అవి వండుకున్నామని బియ్యం ఎంతో బాగా ఉన్నాయని పేర్కొన్నారు. దొడ్డు బియ్యం అని ఎవరో తప్పుడు ప్రచారం చేస్తున్నారని బియ్యం అలా లేవని చాలా నాణ్యతగా ఉన్నాయని అన్నం బాగా వస్తుందని ఎమ్మెల్యేకు సమాధానం చెప్పారు. గతంలో రేషన్ బియ్యం అమ్ముకునేవారా అని ఎమ్మెల్యే లబ్ధిదారులను ప్రశ్నిస్తే.. వారు నవ్వుతూ సమాధానం చెప్పారు. గతంలో తాము దొడ్డు బియ్యాన్ని అమ్ముకునేవారిమని తడుముకోకుండా చెప్పారు. ప్రభుత్వం ఖర్చుకు వినపడకుండా సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తుందని అందుకే పేదల ఇంట బియ్యం ఎలా ఉన్నాయో స్వయంగా ముఖ్యమంత్రి ఆదేశిస్తేనే వాటిని తిని చూస్తున్నామని పేదల ఇంట భోజనాలు చేస్తున్నామని ఎమ్మెల్యే శంకర్ లబ్ధిదారులకు చెప్పుకొచ్చారు. సన్న బియ్యంతో గ్రామాల్లో ఎవరి ఇండ్లలో చూసిన పండుగ వాతావరణం నెలకొందని ఎమ్మెల్యే శంకర్ చెప్పుకొచ్చారు. పేదల ఇంట వండిన సన్న బియ్యం బువ్వ తింటుంటే ఎంతో ఆనందంగా ఉందని శంకర్ చెప్పారు.

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన ఎమ్మెల్యే**

అప్పారెడ్డి గూడ గ్రామంలో మంజూరైన 48 ఇండ్లకు సంబంధించి వాటి నిర్మాణ పనులను ఎమ్మెల్యే శంకర్ తదితర మండల స్థాయి అధికారులు పరిశీలించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తుందని వీటిని లబ్ధిదారులు జాగ్రత్తగా కట్టుకోవాలని సూచించారు. పేద ప్రజలకు ప్రభుత్వం అండగా నిలబడుతుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో నందిగామ ఎంపీడీవో సుమతి ఆర్ఐ శ్రీనివాసులు ఎస్సై గోపాలకృష్ణ మండల అధ్యక్షులు జంగా నరసింహులు, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, కుమారస్వామి గౌడ్,
చంద్రపాల్ రెడ్డి, కావాలి కృష్ణ, బుచ్చయ్య, డైరెక్టర్ చిన్నంతర గారి మల్లేష్, నర్సింలు, మాజీ డిప్యూటీ సర్పంచ్ సీతారాములు, మాజీ వార్డు సభ్యులు ప్రభాకర్, రవి, ప్రతాప్, సురేష్, చిన్నంతర గారి ప్రభు, గణపురం కృష్ణయ్య, బీసీ సంఘం మండల అధ్యక్షుడు పాలకొండ వెంకటేష్ గౌడ్ గ్రామ పెద్దలు సత్యనారాయణ గౌడ్ మల్లయ్య రామయ్య లింగయ్య చేగురు యాదయ్య గౌడ్ తేజ గౌడ్ గ్రామానికి చెందిన యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పవిత్ర పుష్కర నదుల పురస్కారాలుముఖ్య అతిథిగా తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి



షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 7):
హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో సోమవారం ఏర్పాటుచేసిన "జీవనది ఫౌండేషన్ "వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పవిత్ర పుష్కర నదుల పురస్కారాలు – 2025 సంవత్సర కార్యక్రమంలో ముఖ్య ( విశిష్ట) అతిథిగా పాల్గొన్న రంగారెడ్డి జిల్లా పరిషత్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్థాయి సంఘం మాజీ చైర్పర్సన్, కేశంపేట మాజీ జడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, పాల్గొన్నారు. కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన మహిళా పురస్కార గ్రహీతలకు జీవనది ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పురస్కారాలు అందజేయడం జరిగిందని జీవనది ఫౌండేషన్ వారు తెలిపారు..